BHARATH SAMACHAR DIGITAL

20, నవంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

అనాథ వృద్ధురాలికి బాధ్యతగా అంత్యక్రియలు



భారత్ సమాచార్.నెట్, సంగారెడ్డి జిల్లా : నిత్యం సమాజ సేవలో నిలిచే MDR ఫౌండేషన్, పటాన్ చెరులో మరో అనాథ వృద్ధురాలికి బాధ్యతగా అంత్యక్రియలు నిర్వహించింది. ఫౌండేషన్ ఇప్పటివరకు 582 మంది అనాథలకు అంత్యక్రియలు నిర్వహించింది. నూతన మార్కెట్ సమీపంలో చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగించే ఒక వృద్ధురాలు కిందపడగా, స్థానికులు ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ ఆమె మరణించారు.

బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఆర్థిక సహకారంతో ఆ వృద్ధురాలికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అనాథలకు అంత్యక్రియలతో పాటు, ఈ ఫౌండేషన్ పేదలకు ఆర్థిక సహాయం, రేషన్ కిట్లు కూడా అందిస్తూ సేవలను కొనసాగిస్తోంది.

© 2025 Bharath Samachar